# ఎస్ పే అప్లికేషన్
# నియమ నిబంధనలు

ఎస్ పే అప్లికేషన్ కొరకు ఈ కింద తెలియజేసిన నియమ నిబంధనలు యూజర్‌కి (''**యూజర్**'' అంటే దాని వారసులు మరియు నియుక్తులు అని కూడా అర్థం, ఈ వ్యక్తీకరణ దాని అర్థం లేదా సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప) మరియు ఎస్ బ్యాంక్‌కు (''**ఎస్ బ్యాంక్**'' అంటే దాని వారసులు మరియు నియుక్తులు అని కూడా అర్థం, ఈ వ్యక్తీకరణ దాని అర్థం లేదా సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప) మధ్య పూర్తి మరియు ప్రత్యేక కాంట్రాక్ట్‌ను నెలకొల్పుతోంది. యూజర్ మరియు ఎస్ బ్యాంక్‌ని విడివిడిగా ''**పక్షం**''గా మరియు ఉమ్మడిగా ''**పక్షాలు**''గా ప్రస్తావించడం జరుగుతుంది.

ఉభయులూ ఈ నియమ నిబంధనలను సవరించడానికి, మార్చడానికి లేదా తీసేయడానికి రాతపూర్వకంగా సంపూర్ణంగా ధృవీకరిస్తే మరియు అంగీకరిస్తే తప్ప వీటిని సవరించడానికి, మార్చడానికి లేదా తీసేయడానికి మౌఖిక లేదా వెర్బల్ ఒప్పందం చెల్లుబాటు కాదు.

ఈ నియమ నిబంధనలు ఎస్ బ్యాంక్ అందించే ఏదైనా అకౌంట్ లేదా ఏవైనా ఇతర సదుపాయం లేదా సర్వీసుల యొక్క నియమ నిబంధనలకు మరియు/లేదా ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ తెలియజేసిన ఇలాంటి ఇతర నియమ నిబంధనలకు అదనం మరియు వాటిని అవహేళన చేసినట్లు కాదు.

**ఎ. నిర్వచనాలు:** ఈ కింది పదాలకు మరియు పదబంధాలకు ఈ డాక్యుమెంటులో ఈ కింద పొందుపరిచిన అర్థం కలిగి వుంటాయి, సందర్భానికి విరుద్ధంగా ఉంటే తప్ప:

1. '' **అప్లికేషన్** '' అంటే ''ఎస్ పే అప్లికేషన్ '' అని అర్థం, ఇది ఎస్ బ్యాంక్ యొక్క మొబైల్/ఫేస్‌బుక్ అప్లికేషన్ స్వభావం కలిగి వుంటుంది, ఎస్ పే ద్వారా ఎస్ బ్యాంక్ అందించే ప్రోడక్టులు మరియు సర్వీస్‌లు పొందడానికి దీన్ని ఫేస్‌బుక్ ద్వారా యాక్సెస్ పొందవచ్చు లేదా ఆండ్రాయిడ్ మొబైల్ ఆపరేటింగ్ సిస్టమ్ కోసం ఐఓఎస్ యాప్ స్టోర్ లేదా గూగుల్ ప్లే నుంచి లేదా విండోస్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.
2. ''వాలెట్'' అంటే యూజర్‌కి ఎస్ బ్యాంక్ జారీ చేసిన ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (''పిపిఐ'') అని అర్థం.
3. ''భాగస్వామ్య వాలెట్స్'' అంటే యూజర్‌కి ఎస్ బ్యాంక్ యొక్క వివిధ భాగస్వాములు జారీ చేసిన ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్ (''పిపిఐలు'') అని అర్థం.
4. **''అకౌంట్(లు)''** అంటే ఎస్ బ్యాంక్ అందిస్తున్న సదుపాయాన్ని వినియోగించుకునేందుకు, ఎస్ బ్యాంక్‌తో యూజర్ నిర్వహించే బ్యాంక్ అకౌంట్ లేదా ఎస్ బ్యాంక్‌కి యూజర్ ఇచ్చే ఏదైనా ఇతర బ్యాంక్ అకౌంట్ అని అర్థం.
5. **''అకౌంట్‌దారు''** అంటే ఎస్ బ్యాంక్‌తో లేదా ఏదైనా ఇతర బ్యాంక్‌తో అకౌంట్‌దారు నిర్వహించే అకౌంట్ అని అర్థం, నాన్-రెసిడెంట్ ఇండియన్స్, కరెంట్ అకౌంట్, కార్పొరేట్ అకౌంట్‌దారులు మరియు విదేశీ అకౌంట్‌దారులు మినహా.
6. **''గోప్యమైన సమాచారం''** అంటే యూజర్‌కి, లేదా వాళ్ళ వ్యక్తిగత లేదా వ్యాపార సమాచారానికి సంబంధించిన సాంకేతిక, వాణిజ్య లేదా ఆర్థిక స్వభావం ఉండి, ''గోప్యమైనదిగా'' గుర్తుపెట్టినా లేదా పెట్టకపోయినా లేదా

గోప్యమైనదని ఇతరత్రా అర్థం చేసుకున్నప్పటికీ లేదా చేసుకోకపోయినప్పటికీ మరియు సదుపాయాలకి సంబంధించి ఎస్ బ్యాంక్ దృష్టికి వచ్చిన ఏదైనా మౌఖిక, విజువల్ లేదా రాతపూర్వక, స్పష్టమైన లేదా అస్పష్టమైన ఇతర సమాచారం అని అర్థం. కన్వేయన్స్‌కి ముందు లేదా అప్పుడు సాధారణంగా లభించే సమాచారం లేదా గోప్యత బాధ్యత లేకుండా కన్వేయన్స్‌కి ముందు రెసిపియంట్ వద్ద ఇతరత్రా ఉన్న సమాచారం లేదా ఇతర పక్షం నుంచి అందిన సమాచారాన్ని లేదా మెటీరియల్‌ని ఉపయోగించుకోకుండా స్వతంత్రంగా ఇలాంటి పక్షం అభివృద్ధి చేసిన సమాచారం గోప్యమైన సమాచారంలో ఉండదు.

7. **''సదుపాయాలు''** అంటే ఎప్పటికప్పుడు దరఖాస్తు ద్వారా ఎస్ బ్యాంక్ అందించే సదుపాయాలు అని అర్థం.

8. ''ఎన్‌పిసిఎల్'' అంటే భారతదేశంలో శక్తివంతమైన చెల్లింపు మరియు పరిష్కార మౌలిక సదుపాయాలు కల్పించే ఉద్దేశంతో, పేమెంట్ మరియు సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007 నిబంధనల కింద, నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా అని అర్థం.

9. **''పరిమితులు''** అంటే ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిర్దేశించినట్లుగా, ఎవరైనా హోల్డర్‌కు జారీచేయబడే రూపాయల్లో డినామినేషన్ ఉండే ఇన్‌స్ట్రుమెంట్‌ల యొక్క గరిష్ట విలువ అని అర్థం.

10. **''మొబైల్ నంబర్''** అంటే దరఖాస్తుతో రిజిస్ట్రేషన్ సమయంలో యూజర్ నిర్దేశించిన నంబర్ అని అర్థం.

11. **''మొబైల్ ఫోన్''** అంటే ఎస్ బ్యాంక్ నుంచి సదుపాయాలు వినియోగించుకునేందుకు యూజర్‌కి చెందిన లేదా ఉపయోగించిన చెల్లుబాటయ్యే సిమ్ కార్డుతో పాటు స్మార్ట్ ఫోన్ అని అర్థం.

12. **''వ్యక్తిగత సమాచారం''** అంటే యూజర్ ఉపయోగించుకున్న లేదా ఉపయోగించుకునే సదుపాయాలకు సంబంధించి లేదా సంబంధంగా ఎస్ బ్యాంక్‌కి యూజర్ ఇచ్చిన మరియు/లేదా ఎస్ బ్యాంక్ తీసుకున్న యూజర్ గురించిన ఏదైనా సమాచారం అని అర్థం.

13. ''పిపిఐలు'' అంటే అక్టోబర్ 11, 2017 తేదీ గల, ఎప్పటికప్పుడు సవరించినట్లుగా, ప్రీపెయిడ్ పేమెంట్ ఇన్‌స్ట్రుమెంట్స్ జారీ మరియు ఆపరేషన్‌పై మాస్టర్ ఆదేశానుసారం, చెల్లింపు ఇన్‌స్ట్రుమెంట్ అని అర్థం, ఇలాంటి ఇన్‌స్ట్రుమెంట్లలో స్టోర్ చేసిన విలువపై ఆర్థిక సేవలు, రెమిటెన్స్ సదుపాయాలు తదితర వాటితో సహా, వస్తువులు మరియు సేవలు కొనడాన్ని సుగమం చేసేవి.

14. **''లావాదేవీ''** అంటే మర్చంట్ వెబ్‌సైట్స్‌లో లేదా ఎప్పటికప్పుడు అప్లికేషన్ ద్వారా ఎస్ బ్యాంక్ వివిధ అందించే ఇతర సదుపాయాల్లో ప్రోడక్ట్‌లు మరియు సర్వీస్‌ల చెల్లింపు కోసం ఫండ్ బదిలీ సర్వీస్ లేదా అప్లికేషన్‌ని ఉపయోగించడమని అర్థం;

15. **''యూజర్''** అంటే ఎస్ బ్యాంక్ అకౌంట్‌దారు మరియు దరఖాస్తు కోసం రిజిస్టర్ చేసుకున్న ఎవరైనా మరొక వ్యక్తి (ఎస్ బ్యాంక్ యొక్క ప్రస్తుత కస్టమర్ అయివుండకూడదు లేదా ఎస్ బ్యాంక్‌తో ఎలాంటి వ్యాపార సంబంధం ఉండకూడదు) మరియు సదుపాయాలను ఉపయోగించుకునేందుకు అర్హతగల వ్యక్తి అని అర్థం.

16. **''యుపిఐ''** అంటే యూనిఫైడ్ పేమెంట్ ఇంటర్‌ఫేస్ అని అర్థం, భారతదేశంలో శక్తివంతమైన చెల్లింపు మరియు పరిష్కార మౌలికసదుపాయాలు కల్పించే ఉద్దేశం కోసం, పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ యాక్ట్, 2007 నిబంధనల కింద, భారతదేశంలో రిటైల్ చెల్లింపులు మరియు పరిష్కార వ్యవస్థలకు గొడుగు

సంస్థ అయిన నేషనల్ పేమెంట్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియాచే అభివృద్ధి చేసిన మొబైల్ డివైస్/అప్లికేషన్ పేమెంట్ సిస్టమ్ ద్వారా తక్షణ రియల్ టైమ్ మనీ ట్రాన్స్‌ఫర్.

17. ''విపిఎ'' అంటే యుపిఐలో భాగంగా జారీచేసిన వర్చువల్ పేమెంట్ అడ్రస్ అని అర్థం.
18. ''వర్చువల్ కార్డ్'' అంటే అప్లికేషన్ లోపల ఎస్ బ్యాంక్ జారీచేసిన వర్చువల్ కార్డ్ అని అర్థం.
19. ''క్రెడిట్ కార్డ్'' అంటే ఎస్ బ్యాంక్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నట్లుగా నియమ నిబంధనలకు లోబడి, ఎస్ బ్యాంక్ జారీచేసిన క్రెడిట్ కార్డ్‌లు అని అర్థం.
20. ''ట్రావెల్ కార్డ్'' అంటే ఎస్ బ్యాంక్ వెబ్‌సైట్‌లో పేర్కొన్నట్లుగా నియమ నిబంధనలకు లోబడి, ఎస్ బ్యాంక్ జారీచేసిన మల్టీ కరెన్సీ ప్రీ-పెయిడ్ ఇన్‌స్ట్రుమెంట్ అని అర్థం.
21. ''సేవ్‌డ్ కార్డ్'' ఎస్ పేలో యూజర్ సేవ్ చేసిన డెబిట్/క్రెడిట్ కార్డ్‌ల వివరాలు అని అర్థం.
22. ''ఆటో-రీఫిల్'' అంటే వాలెట్‌ని ఆటో-లోడింగ్‌ని సుగమం చేసే సదుపాయం అని అర్థం.

**బి. ''అర్హత మరియు ఉపయోగించుట'':**

1. భారతదేశంలోని టెర్రిటొరి లోపల టెలికాం కంపెనీతో రిజిస్టర్ చేసుకున్న చెల్లుబాటయ్యే మొబైల్ నంబర్ గల మరియు సదుపాయాలు ఉపయోగించుకున్నందుకు వ్యక్తిగత పాస్‌కోడ్‌ని సెట్ చేయడంతో సహా, కావలసిన క్రెడెన్షియల్స్‌ని ప్రామాణీకరించే స్థితిలో గల యూజర్‌కి లోబడి, భారతదేశంలో గల యూజర్‌లందరికీ సదుపాయం లభిస్తుంది.
2. ఇక్కడ పేర్కొన్న విధంగా అర్హత ప్రామాణికతను సంతృప్తిపరచిన మరియు ఎస్ బ్యాంక్ స్వీయ నిర్ణయాధికారం మేరకు యూజర్‌కి మాత్రమే సదుపాయాలు అందుబాటులో ఉంచబడుతుంది. యూజర్‌కి ముందుగా వర్తమానం లేదా సమాచారంతో లేదా లేకుండా, ఏ సమయంలోనైనా సదుపాయాలను ఎస్ బ్యాంక్ నిలిపివేయవచ్చని యూజర్ అంగీకరిస్తారు మరియు ధృవీకరిస్తారు.

**సి. అధీకృతం:**

1. ఎస్ బ్యాంక్ నుంచి సదుపాయాలు పొందినందుకు లావాదేవీ కోర్సులో లేదా అప్లికేషన్ రిజిస్ట్రేషన్ మరియు ప్రామాణీకృతం సమయంలో యూజర్ వెల్లడించిన, యూజర్ అకౌంట్(ల)కు మరియు వ్యక్తిగత వివరాలకు ఏ సమయంలోనైనా యాక్సెస్ పొందడానికి ఎస్ బ్యాంక్‌కి యూజర్ నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.
2. యూజర్ నోటీస్ (మౌఖిక లేదా రాతపూర్వక) లేదా సమ్మతి అవసరం ఏదీ లేకుండానే, ఎస్ బ్యాంక్‌కి కావలసినట్లుగా, తన అధీనంలో ఉన్న యూజర్ సమాచారం మొత్తాన్ని ఏదైనా సర్వీస్ ప్రొవైడరుకు లేదా ఏదైనా ఇతర పక్షానికి వెల్లడించడానికి యూజర్ విస్పష్టంగా, నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.
3. ఎస్ బ్యాంక్ యొక్క స్వీయ నిర్ణయాధికారం మేరకు నిర్ధారించినట్లుగా సమయం మరియు వ్యవధికి యూజర్ వివరాలు మరియు లావాదేవీ వివరాలను రికార్డ్ చేయడానికి, అట్టిపెట్టుకోవడానికి మరియు

భద్రపరచడానికి ఎస్ బ్యాంక్‌కి యూజర్ విస్పష్టంగా, నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.

4. ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ యొక్క ఏవైనా ప్రస్తుత ప్రోడక్ట్‌లు లేదా ప్రవేశపెట్టిన లేదా ప్రారంభించిన కొత్త ప్రోడక్ట్‌ల గురించిన సమాచారంతో సహా ఏవైనా ప్రమోషనల్ ఆఫర్‌లు లేదా యూజర్ పరిజ్ఞానం కోసం ఎస్ బ్యాంక్ సముచితమని భావించిన ఏవైనా గ్రీటింగులు, బేనర్‌లు లేదా ఇతర ప్రమోషన్‌ల గురించి యూజర్‌కి తెలియజేసేందుకు యూజర్ యొక్క మొబైల్ నంబర్‌కు ఏదైనా మెసేజ్ పంపడానికి లేదా కాల్స్ చేయడానికి ఎస్ బ్యాంక్ మరియు/లేదా దాని ఏజెంట్లకు/ప్రతినిధులకు యూజర్ విస్పష్టంగా, నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.

5. యూజర్ చేసిన అభ్యర్థన కనుక సంబంధిత సదుపాయాల కింద ఎస్ బ్యాంక్ నిర్దేశించిన అవసరాలకు అనుగుణంగా లేదని ఎస్ బ్యాంక్ తన స్వీయ నిర్ణయాధికారం మేరకు కనుగొంటే, ఏదైనా తిరస్కరణ మెసేజ్‌ని పంపడానికి లేదా ఏదైనా లావాదేవీ అభ్యర్థనను తిరస్కరించడానికి యూజర్ విస్పష్టంగా, నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా ఎస్ బ్యాంక్‌కు అధీకృతం ఇస్తున్నారు. ఎస్ బ్యాంక్ తీసుకున్న నిర్ణయాలన్నీ చెల్లుబాటవుతాయి మరియు యూజర్ వీటికి కట్టుబడి వుండాలి.

6. ఎస్ బ్యాంక్ మంజూరు చేస్తున్న లేదా మంజూరు చేసిన సదుపాయాలను వినియోగించుకున్నందుకు ఎస్ బ్యాంక్‌లో లేదా ఏదైనా ఇతర బ్యాంక్‌లో నిర్వహించిన తన అకౌంట్(ల)కు డెబిట్ చేయడానికి యూజర్ నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా ఎస్ బ్యాంక్‌కు అధీకృతం ఇస్తున్నారు.

7. ఒకవేళ యూజర్ సేవ్‌డ్ కార్డ్ సదుపాయం ఉపయోగించుకోవడాన్ని ఎంచుకుంటే కార్డ్ వివరాలను సేవ్ చేయడానికి/స్టోర్ చేయడానికి ఎస్ బ్యాంక్‌కు యూజర్ బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.

8. అప్లికేషన్‌లో ఆటో-రిటైల్ సదుపాయం కోసం యూజర్ ఎంచుకుంటే సేవ్‌డ్ కార్డ్‌కు డెబిట్ చేయడం ద్వారా వాలెట్‌ని లోడ్ చేయడానికి ఎస్ బ్యాంక్‌కు యూజర్ బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.

9. ఎన్‌పిసిఎల్ జారీచేసిన వర్తించే మార్గదర్శకాల ప్రకారం, యుపిఐ రిజిస్ట్రేషన్‌లో భాగంగా, యూజర్ యొక్క మొబైల్ నంబర్ నుంచి అవుట్‌వర్డ్ ఎస్‌ఎంఎస్ పంపడానికి ఎస్ బ్యాంక్‌కు యూజర్ నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా అధీకృతం ఇస్తున్నారు.

**డి. యూజర్‌చే రిప్రజెంటేషన్ మరియు వారంటీలు:**

1. ఫేస్‌బుక్ అకౌంట్, మొబైల్ ఫోన్, డేటా కనెక్షన్ తదితర వాటితో సహా, సదుపాయాల కింద కొన్ని ప్రయోజనాలను పొందడానికి మరియు వినియోగించుకోవడానికి ముందస్తు-షరతుగా ఉండే షరతు ఏదైనా యూజర్ యొక్క స్వీయ నిర్ణయాధికారం మరియు బాధ్యత అవుతుందని యూజర్ అర్థంచేసుకున్నారు, అంగీకరించారు మరియు ధృవీకరించారు.

2. యూజర్ నిర్వహించిన లావాదేవీలకు సంబంధించి లేదా యూజర్ వినియోగించుకున్న సదుపాయాలకు సంబంధించి ఎస్ బ్యాంక్ ఉత్పాదించిన, నిర్వహించిన మరియు భద్రపరిచిన రికార్డ్‌లు, డేటా మరియు వివరాలన్నీ లావాదేవీల యొక్క ఖచ్చితత్వం మరియు యథార్థతకు నిశ్చితమైన రుజువు అని యూజర్ అంగీకరించారు, ధృవీకరించారు మరియు అంగీకరించారు.

3. ఎస్ బ్యాంక్ ఉత్పాదించిన, నిర్వహించిన మరియు భద్రపరిచిన అన్ని రికార్డ్‌లు, డేటా మరియు వివరాలు ఎలాంటి క్లెయిమ్, వివాదం లేదా ఆక్షేపణ లేకుండా చెల్లుబాటు అవుతాయని, అంతిమమని మరియు యూజర్ కట్టుబడాలని యూజర్ అంగీకరించారు, ధృవీకరించారు మరియు అంగీకరించారు.

4. ఎస్ బ్యాంక్ మరియు/లేదా దాని ఏజెంట్లు/ప్రతినిధులు చేసిన అన్ని కాల్స్ లేదా మెసేజ్‌లను యూజర్ యొక్క ఏకాంతతను ఉల్లంఘించినట్లుగా పరిగణించకూడదని మరియు ఈ విషయంలో ఎస్ బ్యాంక్ మరియు/లేదా దాని ఏజెంట్లు/ప్రతినిధులు బాధ్యులు కావు లేదా బాధ్యురాలిని చేయకూడదని యూజర్ నిర్బంధ్వంగా మరియు బేషరతుగా అంగీకరించారు మరియు సమ్మతించారు.

5. అప్లికేషన్ ద్వారా అన్ని అభ్యర్థన(లు) లేదా లావాదేవీ(లు) మరియు/లేదా అభ్యర్థనను యూజర్ నుంచి అందిన లావాదేవీ లేదా ఏవైనా అభ్యర్థనల ప్రామాణీకతను నిర్ధారించేందుకు ఎస్ బ్యాంక్‌పై ఎలాంటి బాధ్యత లేకుండా ఎస్ బ్యాంక్ నిర్వహించాలి యూజర్ విస్పష్టంగా అంగీకరించారు మరియు ధృవీకరించారు.

6. ఎప్పటికప్పుడు ఈ సదుపాయం ద్వారా ఏవైనా కొత్త సర్వీసులను ప్రవేశపెట్టే ఎంపిక ఎస్ బ్యాంక్‌కి ఉంది మరియు ఇలాంటి కొత్త సర్వీసుల కొరకు యూజర్‌ని రిజిస్టరు చేసుకునేందుకు ఎస్ బ్యాంక్‌కి యూజర్ విస్పష్టంగా అధీకృతం ఇచ్చినట్లుగా భావించబడుతుంది.

7. ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (''ఆర్‌బిఐ'') నిర్దేశించినట్లుగా ఫండ్స్ ట్రాన్స్‌ఫర్స్‌కి వర్తించే యాంటీ-మనీ లాండరింగ్ (ఎఎంఎల్) నిబంధనలను యూజర్ పాటించాలి.

8. ఎస్ బ్యాంక్‌కి సమర్పించిన సమాచారంలో దోషం లేదా లోపం ఉందని యూజర్ అనుమానిస్తే, ఇలాంటి దోషాలను లేదా లోపాలను రాతపూర్వకంగా ఎస్ బ్యాంక్‌కి యూజర్ వెంటనే తెలియజేయాలి. వీలైన చోటల్లా ఉత్తమ కృషితో ఇలాంటి లోపాన్ని లేదా దోషాన్ని వెంటనే సరిచేయడానికి లేదా సరిదిద్దడానికి ఎస్ బ్యాంక్ కృషి చేస్తుంది.

9. ఎస్ బ్యాంక్ వద్ద యూజర్ నమోదు చేసుకున్న మొబైల్ ఫోన్ లేదా మొబైల్ నంబర్ నుంచి జరిగే ఏవైనా లావాదేవీలను యూజర్ మాత్రమే మరియు యూజర్ యొక్క సంకల్పం, సమ్మతి మరియు స్వీయనిర్ణయాధికారం మేరకు జరిపినట్లుగా భావించబడుతుందని యూజర్ అంగీకరించారు.

10. యూజర్ అకౌంట్‌లో ఏదైనా అనధికారిక లావాదేవీ కనుక యూజర్‌కి తెలిస్తే, ఎస్ బ్యాంక్‌కి తెలియజేయవలసిన బాధ్యత యూజర్‌కి ఉంది.

11. సదుపాయాలను ఉపయోగించుకోవడం ద్వారా, ఇక్కడ పేర్కొనబడిన నియమ నిబంధనలన్నిటినీ మరియు ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ నిర్దేశించిన ఇలాంటి నియమ నిబంధనలను యూజర్ అంగీకరించారని మరియు వీటికి యూజర్ రాతపూర్వకంగా అంగీకరిస్తే ఇదే విధంగా యూజర్ కట్టుబడి వుండాలని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.

12. సదుపాయాల కింద ఉద్వేశాలన్నిటి కొరకు, సదుపాయాల ద్వారా అందించబడే అప్లికేషన్‌ని అనధికారికంగా మరియు అక్రమంగా ఉపయోగించడాన్ని నిరోధించేందుకు యూజర్ అవసరమైన ముందు జాగ్రత్తలన్నిటినీ యూజర్ తీసుకోవాలి.

13. పాస్‌కోడ్/ఒటిపి/కోడ్/పాస్‌వర్డ్ గోప్యతను నిర్వహించవలసిన మరియు ఇలాంటి పాస్‌కోడ్/ఒటిపి/కోడ్/పాస్‌వర్డ్‌ని దుర్వినియోగం చేయడం వల్ల ఉత్పన్నమయ్యే పర్యవసానాలన్నిటికీ యూజర్ బాధ్యులవుతారు.

14. సదుపాయాలను ఉపయోగించుకుంటున్నప్పుడు, చట్టవిరుద్ధమైన, హానికరమైన, ముప్పుకలిగించే, దూషించే, అసభ్యకరమైన, వేధించే, పరువుకు భంగం కలిగించే, అశ్లీల, బూతుసాహిత్యం, అపవిత్ర, అసభ్య, ఇన్‌ఫ్లమేటరీ, అసత్య, నీతిబాహ్య, ద్వేషపూర్వక, వంశపరంగా, జాతిపరంగా, సామాజికంగా, రాజకీయంగా, చట్టబద్ధంగా, నైతికంగా, మతపరంగా అభ్యంతకరమైన లేదా ఇతరత్రా అభ్యంతకరమైన విషయం దేనినీ యూజర్ అప్‌లోడ్, డౌన్‌లోడ్, పోస్టింగ్ లేదా ఇతరత్రా ట్రాన్స్‌మిట్ చేయకూడదు, లేదా ప్రసిద్ధ వ్యక్తుల హక్కులతో సహా మరొకరి హక్కులను, లేదా వాళ్ళ ఏకాంతాన్ని లేదా మేధోసంపత్తి ఆస్తిని ఆక్రమించకూడదు.

15. స్వీయ నిర్ణయాధికారం మేరకు ఎస్ బ్యాంక్ ఏదో ఒక రూపంలో లేదా రీతిలో లావాదేవీలన్నిటి రికార్డ్‌లను ఎస్ బ్యాంక్ అట్టిపెట్టుకోవడానికి నేను అంగీకరించాను, ధృవీకరించాను మరియు ఆమోదించాను. ఒకవేళ ఏదైనా వివాదం తలెత్తితే, ఎస్ బ్యాంక్ రికార్డ్‌లకు కట్టుబడాలి మరియు ఇలాంటి లావాదేవీలను అప్లికేషన్ ద్వారా నిర్వహించినట్లుగా విస్పష్టమైన సాక్ష్యాధారాలు ఉండాలి.

16. ఎస్ బ్యాంక్ అధీకృతం ఇచ్చినట్లుగా కాకుండా ఇతరత్రా ఏ విధంగానూ అప్లికేషన్‌ని యూజర్ ఉపయోగించరు లేదా ప్రవేశసౌలభ్యం పొందరు. ఒకవేళ యూజర్ ఏదైనా ఇతర ఉద్దేశాలకు అప్లికేషన్‌ని యూజర్ ఉపయోగిస్తే లేదా ఇలాంటి ఉద్దేశాలు అక్రమమం, అసంబద్ధం అయితే లేదా ఈ నియమ నిబంధనల కింద అధీకృతం ఇవ్వబడకపోతే, యూజర్ ఇలా అనధికారికంగా ప్రవేశ సౌలభ్యం పొందడాన్ని నిరోధించేందుకు సహేతుకమైన చర్యలు లేదా స్టెప్స్‌ని తీసుకోవడానికి ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది.

17. అప్లికేషన్‌కి ఎప్పటికప్పుడు నిర్వహణ అవసరమని మరియు ఇలాంటి సమయంలో యూజర్‌ల యొక్క అభ్యర్థనను లేదా లావాదేవీని ప్రాసెస్ చేయడం సాధ్యపడకపోవచ్చని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.

18. యూజర్‌కి ఎస్ బ్యాంక్ మంజూరు చేసిన లేదా అందిస్తున్న సదుపాయాలను ఉపయోగించుకునే ఉద్దేశం కోసం పూర్వ షరతుగా ఎస్ బ్యాంక్‌కి యూజర్ సమర్పించిన సమాచారం ఖచ్చితత్వానికి యూజర్ పూర్తి బాధ్యత తీసుకుంటున్నారు.

**ఇ. యూజర్ యొక్క బాధ్యత:**

1. ఎస్ బ్యాంక్‌కి యూజర్ ఇచ్చిన సమాచారం మొత్తం లేదా దానిలో కొంత భాగం ఖచ్చితత్వం లేదా నిర్దుష్టతకు యూజర్ పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు.

2. అప్లికేషన్ ద్వారా లేదా ఎస్ బ్యాంక్ యొక్క ఎవరైనా మర్చంట్ ఆపరేటర్‌లు/సర్వీసు ప్రొవైడర్‌ల ద్వారా ఉద్దేశించిన లేదా కరెక్ట్ లబ్ధిదారునికి ఫండ్ బదిలీలన్నిటికీ యూజర్ పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు.

3. అప్లికేషన్ ద్వారా అందించే సదుపాయాలను వినియోగించుకునేందుకు ఎస్ బ్యాంక్‌కి యూజర్ ఇచ్చిన సమాచారంలో ఏదైనా లోపం లేదా దోషం కనుగొంటే యూజర్ పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు.

4. ఎస్ బ్యాంక్ మంజూరు చేసిన లేదా మంజూరు చేయబడే సదుపాయాలను ఉపయోగించుకునేందుకు కావలసిన తన మొబైల్ ఫోన్, మొబైల్ నంబర్ మరియు పాస్‌కోడ్‌లను కాపాడుకునేందుకు యూజర్ పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు.

5. పాస్‌కోడ్/పాస్‌వర్డ్‌లను లేదా అప్లికేషన్‌ని అనధికారికంగా లేదా చట్టవిరుద్ధంగా ఉపయోగించినందుకు లేదా ఎస్ బ్యాంక్‌కి ఇచ్చిన ఏదైనా మోసపూరిత లేదా దోషపూరిత నిర్దేశనానికి యూజర్ పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు.

6. యూజర్ పరంగా ఏదైనా చర్య లేదా ఒమిషన్ వల్ల కలిగిన అన్నీ లేదా ఏవైనా నష్టాలకు ఎస్ బ్యాంక్‌కి పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు. మరియు అప్లికేషన్‌లో తన తరఫున చేసిన ఏదైనా ఇలాంటి అనధికారిక ఉపయోగం/ప్రవేశ సౌలభ్యం గురించి లేదా తనకు పరిజ్ఞానం గల లేదా నిజమని నమ్మిన సదుపాయాల గురించి ఒటిపి/పాస్‌కోడ్/పాస్వర్డ్‌ని దుర్వినియోగం చేస్తే లేదా ఏదైనా ఇతర సెక్యూరిటీ ఉల్లంఘనకు పాల్పడితే ఎస్ బ్యాంక్‌కి వెంటనే తెలియజేయడానికి యూజర్ అంగీకరించారు.

7. యూజర్ యొక్క మొబైల్ నంబర్‌లో ఏదైనా మార్పు ఉంటే లేదా యూజర్ యొక్క మొబైల్ ఫోన్ కోల్పోతే లేదా యూజర్ యొక్క మొబైల్ ఫోన్‌ని మరొక మూడవ పక్షం దేనికైనా కేటాయిస్తే లేదా నియుక్తం చేస్తే సదుపాయాలన్నిటినీ సస్పెండ్ చేయడంతో సహా ఎస్ బ్యాంక్‌కి చేసిన ఏదైనా అభ్యర్థనకు యూజర్ పూర్తిగా బాధ్యులవుతారు మరియు బాధ్యత వహిస్తారు.

8. ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ చేసిన ఏవైనా మార్పులు, సవరణ లేదా మార్పులు చేర్పులతో సహా, ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనలన్నిటినీ యూజర్ ఉల్లంఘిస్తే, నష్టం మొత్తానికి (వాస్తవ మరియు కంటింజెంట్) లేదా డేమేజ్ లేదా క్లెయిమ్ లేదా డిమాండ్‌కు ఎస్ బ్యాంక్‌కి యూజర్ నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా బాధ్యులవుతారు.

9. యూజర్ బ్యాంక్ అందించిన అప్లికేషన్ యూజర్ యొక్క స్వీయ రిస్కు మరియు బాధ్యతపై ఉంటుదని మరియు ఇలాంటి రిస్కుల్లో ఉండేవి (1) ఏదైనా సాంకేతిక దోషం, వైఫల్యం, గ్లిచ్, నెట్‌వర్క్ ఫెయిల్యూర్, చట్టపరమైన నిరోధాలు మరియు ఎస్ బ్యాంక్ నియంత్రణ బయట గల ఇతర కారణాలు; (2) యూజర్ ఇచ్చిన ఏదైనా సమాచారం తప్పుగా/ఇన్‌కరెక్టుగా/అనిర్దుష్టంగామారితే; (3) ప్రక్రియలో ప్రమేయం ఎవరైనా సర్వీస్ ప్రొవైడర్/ఇతర మూడవ పక్షం/సంస్థ పనితీరు కోసం; (4) సర్వీలో ఏదైనా దోషానికి, లోపానికి, వైఫల్యానికి లేదా అవాంతరానికి లేదా ఫండ్ బదిలీలో జాప్యం వల్ల కలిగిన ఏవైనా పర్యవసానాలకు; మరియు (5) ట్రాన్స్‌మిషన్ డెలివరిలో కలిగిన ఏదైనా జాప్యం లేదా ఆన్‌లైన్/ఎలక్ట్రానిక్ సూచనలు డెలివరి కాకపోవడం లేదా ట్రాన్స్‌మిషన్ లేదా దాని డెలివరిలో కలిగిన ఏదైనా తప్పు, ఒమిషన్ లేదా దోషానికి లేదా ఏ కారణం నుంచైనా సూచనల డీక్రిప్టింగ్, లేదా ఎస్ బ్యాంక్ నియంత్రణలో లేని ఏదైనా చర్య వల్ల కలిగిన పర్యవసానాలు ఉంటాయి) అని యూజర్ అంగీకరించారు మరియు రూఢిపరిచారు.

**ఎఫ్. యస్ బ్యాంక్ యొక్క బాధ్యత నుంచి విముక్తి:**

1. యూజర్‌కి మరియు ఇతర మర్చంట్ ఆపరేటర్‌లకు/సర్వీస్ ప్రొవైడర్‌లకు మధ్య కుదిరిన, ఇక్కడ ఇతరత్రా విస్పష్టంగా ఇవ్వబడినట్లుగా మినహా, లావాదేవీ దేనికీ ఎస్ బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యత కలిగి వుండదని కూడా యూజర్ అర్థం చేసుకున్నారు, అంగీకరించారు మరియు ధృవీకరించారు.

2. యూజర్ సమాచారం గోప్యంగా ఉంచబడిందని నిర్ధారించుకునేందుకు ఎస్ బ్యాంక్ అన్ని సహేతుకమైన చర్యలు తీసుకుంటుంది. అయితే, ఎస్ బ్యాంక్ మరియు/లేదా దాని యజమానులు లేదా ఏజెంట్లు లేదా ప్రతినిధులు తీసుకున్న ఏదైనా చర్య, ఒమిషన్ లేదా నిర్వహణతో నిమిత్తం లేకుండా, ఇలాంటి సమాచారం లీకేజి లేదా ప్రకటన దేనికీ ఎస్ బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యురాలు కాదు లేదా బాధ్యతవహించదు.

3. అప్లికేషన్‌కి సంబంధించి యూజర్ ఆహ్వానించిన ఎవరైనా మూడవ వ్యక్తులు లేదా పక్షాలకు ఎస్ బ్యాంక్ బాధ్యురాలు కాదు లేదా బాధ్యతవహించదు, ఇలాంటి మూడవ వ్యక్తులు/పక్షాలు అప్లికేషన్‌లో యూజర్‌గా నమోదు చేసుకుంటే తప్ప.

4. అప్లికేషన్‌లో ఎస్ బ్యాంక్ అందించిన సదుపాయాలు వైరస్ లేదా ఇతర ప్రాణాంతక, విధ్వంసక లేదా కరప్టింగ్ కోడ్ మరియు ప్రోగ్రామ్ వల్ల ప్రభావితం కావచ్చని యూజర్ ధృవీకరించారు మరియు అంగీకరించారు మరియు దీనికి ఎస్ బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యురాలు కాదు లేదా బాధ్యతవహించదు.

5. ఎస్ బ్యాంక్ అందిస్తున్న అప్లికేషన్ నిర్వహిస్తున్న పరంగా సూచనలను ప్రాసెసింగ్ చేయడంలో విఫలంకావడం లేదా సూచనలను ప్రాసెస్ చేయడంలో ఏదైనా జాప్యానికి ఎస్ బ్యాంక్ ఏ విధంగానూ బాధ్యురాలు కాదు లేదా బాధ్యతవహించదు.

6. ఏ కారణంతోనైనా ఏదైనా యూజర్ సూచనను ఎస్ బ్యాంక్ గౌరవించలేకపోవడం లేదా ఏదైనా వైఫల్యం వల్ల ఇతరత్రా కలిగే లేదా నష్టం నుంచి ఉత్పన్నమైనా, ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగే బాధ్యత మొత్తాన్ని మరియు దేనినైనా ఎస్ బ్యాంక్ డిస్‌క్లెయిమ్ చేసుకుంటోంది.

7. అప్లికేషన్ లాంటి దానిని యూజర్ ఉపయోగించడం పరంగా, యూజర్ యొక్క గోప్యతను ఉల్లంఘనకు ఎస్ బ్యాంక్ బాధ్యురాలు కాదు లేదా బాధ్యత వహించదు.

8. వీటికి సంబంధించి ఎస్ బ్యాంక్ బాధ్యురాలు కాదని లేదా బాధ్యత వహించదని యూజర్ అంగీకరించారు: (1) మంచి విశ్వాసంతో యూజర్ సూచనలపై ఆధారపడటం వల్ల ఎస్ బ్యాంక్ నిర్వహించిన ఏవైనా లావాదేవీలు; (2) యూజర్ ఇచ్చిన సూచనలు యథార్థం కాదని లేదా ఇతరత్రా అస్పష్టంగా, అసంబద్ధంగా, స్పష్టత లోపించడం లేదా సందేహాస్పదంగా లేదా చట్టానికి విరుద్ధంగా ఉన్నట్లుగా తన స్వీయ నిర్ణయాధికారం మేరకు ఎస్ బ్యాంక్ నమ్మిన కారణంగా లావాదేవీలు చేయకపోవడం, (3) సర్వీస్ యొక్క ఏదైనా దోషం, లోపం, వైఫల్యం లేదా అవాంతరం వల్ల కలిగిన ఏదైనా నష్టం లేదా డేమేజ్‌కి లేదా బదిలీ/రెమిటెన్స్ జాప్యంకావడం వల్ల కలిగిన పర్యవసానాలకు మరియు ఎస్ బ్యాంక్ నియంత్రణలో లేని ఏదైనా కారణతో; (4) సదుపాయాలను ఉపయోగిస్తున్న మూడవ పక్షానికి యూజర్ ఇచ్చిన సమాచారం/సూచనలకు ఏదైనా మూడవ పక్షం పొందిన ఏదైనా అనధికారిక ప్రవేశసౌలభ్యం (5) సదుపాయాలను

ఉపయోగించుకునేటప్పుడు యూజర్‌కి కలిగిన ఏదైనా ప్రత్యక్ష, పరోక్ష లేదా పరిస్థితుల వల్ల కలిగిన ఏవైనా డేమేజ్‌లకు.

9. గోప్యత స్వభావం గల సమాచారం మొత్తాన్ని వెల్లడించడం వల్ల యూజర్‌కి కలిగిన ఏదైనా నష్టం, డేమేజ్, బాధ్యతకు సంబంధించి ఎస్ బ్యాంక్ బాధ్యతవహించదని లేదా బాధ్యురాలు కాదని యూజర్ అంగీకరించారు.

10. యూజర్ ఇచ్చిన సమాచారం నిర్దుష్టంగా ఉందని నిర్ధారించుకునేందుకు ఎస్ బ్యాంక్ అవసరమైన చర్యలు తీసుకున్నప్పటికీ కలిగిన లేదా కలిగే ఏవైనా సందర్భోచిత దోషానికి ఎస్ బ్యాంక్ బాధ్యురాలిని చేయకూడదు మరియు ఎస్ బ్యాంక్ ఇచ్చిన అనిర్దుష్ట సమాచారం పర్యవసానంగా యూజర్‌కి ఏదైనా నష్టం లేదా డేమేజ్ కలిగితే లేదా కలిగేట్లయితే ఎస్ బ్యాంక్‌పై క్లెయిమ్ ఏదీ యూజర్‌కి ఉండదు.

11. ఏ విధంగానైనా సరే ఏవైనా లోపభూయిష్టమైన లేదా చెడు సర్వీస్‌లకు లేదా యూజర్‌కి కలిగే ఏదైనా నష్టానికి ఎస్ బ్యాంక్ బాధ్యురాలు కాదు.

**జి. సర్వీస్ నిబంధనలు:**

1. అప్లికేషన్ ద్వారా యూజర్ నిర్దిష్ట అభ్యర్థన చేసిన మీదట మాత్రమే సదుపాయాలను ఎస్ బ్యాంక్ అందిస్తుంది.

2. ఎస్ బ్యాంక్ ఇచ్చిన లేదా ఇస్తున్న అప్లికేషన్ కొరకు రిజిస్ట్రేషన్‌ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ఎస్ బ్యాంక్‌కి అవసరమైనట్లుగా తన వివరాలను యూజర్ రిజిస్టర్ చేయవలసి ఉంటుంది.

3. ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ ఇచ్చిన లేదా ఇవ్వాలని ప్రతిపాదించిన అప్లికేషన్‌లో లభించినట్లుగా సదుపాయాలు లేదా విశిష్టతల్లో ప్రతి ఒక్కదానికి యూజర్ తన వివరాలను నమోదు చేసుకోవలసి ఉంటుంది.

4. వాలెట్‌ని ఉపయోగించుకునేందుకు మరియు/లేదా యాక్టివేట్ చేసుకునేందుకు ముందస్తు షరతుగా, యుఐడిఎఐ (యునిక్ ఐడెంటిఫికేషన అథారిటి ఆఫ్ ఇండియా) లేదా ఎస్ బ్యాంక్ అకౌంట్‌దారులకు జారీచేసిన కస్టమర్ ఐడిని యూజర్ ఇవ్వవలసి ఉంటుంది, దీన్ని ఒన్ టైమ్ పాస్‌వర్డ్ (ఒటిపి) ద్వారా నిర్ధారించుకోవడం జరుగుతుంది. ఆధార్ నంబర్‌ను లేదా కస్టమర్ ఐడిని విజయవంతంగా నిర్ధారించుకున్న తరువాత, ఆధార్ లేదా కస్టమర్ ఐడిపై నమోదైన పేరు, చిరునామా లాంటి డెమోగ్రాఫిక్ వివరాలు వాలెట్ రిజిస్ట్రేషన్ కొరకు పరిగణించబడతాయి. వాలెట్ జారీ చేసిన తేదీ నుంచి 1 (ఒక సంవత్సరం లోపు తమ ఆధార్ నంబర్‌ను లేదా ఎస్ బ్యాంక్ కస్టమర్ ఐడిని (ఎస్ బ్యాంక్ జారీ చేసినట్లుగా) నిర్ధారణ చేయని లేదా చేయడంలో విఫలమైన ప్రస్తుత వాలెట్ యూజర్‌లకు, ముందుగా నోటీసు ఇవ్వకుండానే లేదా ఎస్ బ్యాంక్ తరఫున ఏ విధమైన రిస్క్, బాధ్యత లేదా ఉత్తరదాయిత్వం లేకుండానే ఇలాంటి వాలెట్‌లను రద్దు చేయడానికి లేదా డిజేబుల్ చేయడానికి ఎస్ బ్యాంక్‌కి పూర్తి హక్కు ఉంది.

5. వాలెట్‌ని ఉపయోగించుట ఈ కింది షరతులకు లోబడి యూజర్ బేషరతుగా అంగీకరించాయి మరియు ధృవీకరించాయి: (ఎ) యూజర్ విజయవంతంగా రిజిస్టర్ చేసుకున్న మీదట, ఎప్పటికప్పుడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) అనుమతించినట్లుగా డిఫాల్ట్ పరిమితులు వాలెట్‌లన్నిటికీ వర్తింపజేయబడతాయి. ఈ పరిమితులను అన్ని భాగస్వామ్య వాలెట్లలో వర్తించే క్యుమిలేటివ్ పరిమితులు అయివుంటాయి.

(బి) వాలెట్ నుంచి యూజర్ బ్యాంక్ అకౌంట్‌కి ఫండ్ బదిలీ కోసం, అప్లికేషన్‌లో లబ్ధిదారునిగా బ్యాంక్ అకౌంట్ వివరాలను యూజర్ చేర్చవలసి ఉంటుంది. ఎస్ బ్యాంక్ కూలింగ్ పీరియడ్‌ని ప్రవేశపెట్టవచ్చు (గంటలు: నిమిషాల్లో), ఆ తరువాత లబ్ధిదారుని అకౌంట్‌లకు బదిలీలు సుగమమవుతాయి. నిర్దిష్ట యూజర్‌కి గరిష్టంగా చేర్చదగిన గరిష్ట లబ్ధిదారుల సంఖ్యపై పరిమితిని కూడా ఎస్ బ్యాంక్ ప్రవేశపెట్టవచ్చు. (సి) ఆర్‌బిఐ ఆదేశించినట్లుగా సంపూర్ణ కెవైసి (నో యువర్ కస్టమర్) ప్రక్రియను వాలెట్‌ని వినియోగించుకున్న మరియు/లేదా యాక్టివేట్ చేసిన తేదీ నుంచి 1 (ఒక) సంవత్సరం లోపు యూజర్ పూర్తి చేయాలి. ఒకవేళ కెవైసి ప్రక్రియను అనువర్తించకపోతే లేదా పూర్తి చేయకపోతే, యూజర్‌కి తదుపరి నోటీస్ ఏదీ ఇవ్వకుండానే లేదా ఎస్ బ్యాంక్ తరఫున ఏ విధమైన రిస్కు, బాధ్యత లేదా లయబిలిటి లేకుండానే ఇలాంటి వాలెట్‌లను రద్దు చేయడానికి మరియు డిజేబుల్ చేయడానికి ఎస్ బ్యాంక్‌కి పూర్తి హక్కు మరియు విచక్షణాధికారం ఉంది. వాలెట్ నుంచి లేదా దానికి అన్ని క్రెడిట్‌లు, డెబిట్‌లు లేదా బదిలీ, ఎస్ బ్యాంక్‌కి సంతృప్తి కలిగించేలా కెవైసి ప్రక్రియను పూర్తి చేసిన మీదట మాత్రమే అనుమతించబడుతుంది. ఈ విషయంలో ఎస్ బ్యాంక్ నిర్ణయం అంతిమం మరియు యూజర్ దీనికి కట్టుబడి వుండాలి.

6. లభించే మరియు ఎప్పటికప్పుడు వెబ్‌సైట్ www.yesbank.inలో అప్‌డేట్ చేయబడే వర్చువల్ కార్డ్ నియమ నిబంధనలకు వర్చువల్ కార్డ్ లోబడి ఉంటుంది మరియు వర్చువల్ కార్డ్‌పై బ్యాలెన్స్ వాలెట్‌లో ఉన్న బ్యాలెన్స్‌కి సమానంగా ఉంటుందని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.

7. అప్లికేషన్ ద్వారా క్రెడిట్ కార్డ్ సదుపాయాన్ని వినియోగించుకోవాలంటే, ఈ కింది షరతులను యూజర్ పాటించవలసి ఉంటుందని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు: (ఎ) చెల్లుబాటయ్యే ఎస్ బ్యాంక్ క్రెడిట్ కార్డ్ యూజర్‌కి ఉండాలి (బి) అప్లికేషన్‌లో యూజర్ ఇలాంటి క్రెడిట్ కార్డ్ వివరాలను నమోదు చేయవలసి ఉంటుంది.

8. అప్లికేషన్ ద్వారా ట్రావెల్ కార్డ్ సదుపాయం వినియోగించుకోవాలంటే, యూజర్ ఈ కింది షరతులను పాటించవలసి ఉంటుంది: (ఎ) యూజర్‌కి చెల్లుబాటయ్యే ట్రావెల్ కార్డ్ ఉండాలి (బి) అప్లికేషన్‌లో యూజర్‌కి ఇలాంటి చెల్లుబాటయ్యే ట్రావెల్ కార్డ్ వివరాలను నమోదు చేసుకొని వుండాలని యూజర్ అంగీకరిస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు.

9. సదుపాయాలను వినియోగించుకోవాలనుకుంటే: (ఎ) స్నేహితుని జాబితా, మొబైల్ నంబర్ మరియు ఈమెయిల్ ఐడిలను పొందడానికి యూజర్ యొక్క సామాజిక ప్రొఫైల్‌కి అప్లికేషన్ యాక్సెస్ పొందుతుంది మరియు యూజర్ యొక్క నిర్దిష్ట అభ్యర్థన మేరకు, అప్లికేషన్‌లో చేరేందుకు ఇలాంటి మూడవ పక్షం యూజర్‌లకు పంపబడతాయి; (బి) అప్లికేషన్ యూజర్ యొక్క సోషల్ ప్రొఫైల్, మొబైల్ నంబర్ మరియు ఈమెయిల్ ఐడికి నోటిఫికేషన్ పంపబడుతుంది; (3) యూజర్ తన బ్యాంక్ అకౌంట్ వివరాలను అప్లికేషన్‌లో చేర్చవచ్చు; (4) యూజర్ యొక్క ఎస్ బ్యాంక్ లేదా ఇతర బ్యాంక్ అకౌంట్ వివరాలు ఎస్ బ్యాంక్ యొక్కస్వీయ విచక్షణాధికారం మేరకు నిర్ణయించినట్లుగా, సమయం మరియు వ్యవధికి ఎస్ బ్యాంక్ సర్వర్ డేటాబేస్‌లో స్టోర్ చేయబడతాయి; (వి) ఎస్ బ్యాంక్ మంజూరు చేసిన సదుపాయాల కింద ఏదైనా ఫండ్ ట్రాన్స్‌ఫర్ చేసేందుకు ఎస్ బ్యాంక్ నిర్ణయించిన పరిమితికి యూజర్ కట్టుబడాలి అని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.

10. ఎస్ బ్యాంక్‌కి యూజర్ ఇచ్చిన ఏవైనా సూచనలు సదుపాయాలను ఉపయోగించుకునేందుకు ఒటిపి/ పాస్‌కోడ్ /పాస్‌వర్డ్‌ని యూజర్ చెల్లుబాటు చేసిన తరువాత మాత్రమే అమలు చేయబడుతుందని యూజర్ ధృవీకరించారు.

11. లావాదేవీ ఒకసారి కార్యరూపం దాల్చితే, యూజర్ ఇచ్చిన స్టాప్ పేమెంట్ సూచనలను ఎస్ బ్యాంక్ ఆమోదించదు మరియు/లేదా చర్య తీసుకోదని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.

12. నిర్దిష్ట విపిఎ కేటాయింపు నిర్దిష్ట విపిఎ లభించడానికి మరియు ఎస్ బ్యాంక్ స్వీయ నిర్ణయాధికారం మేరకు ఉంటుందని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు. విపిఎ డూప్లికేషన్‌ని లేదా ఒకే విపిఎని అనేక మంది యూజర్లకు కేటాయించడాన్ని ఎస్ బ్యాంక్ అనుమతించదని యూజర్ అంగీకరిస్తారు.

13. సదుపాయాన్ని వినియోగించుకునేటప్పుడు యూజర్ తప్పకుండా నిర్ధారించుకోవాలి: (1) సదుపాయాలకు ప్రవేశసౌలభ్యం కలిగి వుండటానికి మరియు వినియోగించుకోవడానికి యూజర్‌కి అధికారం ఉందని; (2) ఇలాంటి సదుపాయాలకు సంబంధించి భారతదేశంలో ఉన్న వర్తించే చట్టాలు మరియు రెగ్యులేషన్‌లను యూజర్ పాటించారని; (3) యూజర్‌కి సదుపాయాలను కల్పించేందుకు ఎస్ బ్యాంక్‌కి అవసరమైనట్లుగా సమాచారం మరియు/లేదా సహాయం మొత్తాన్ని ఎస్ బ్యాంక్‌కి యూజర్ ఇచ్చారని; (4) ఎప్పటికప్పుడు కేటాయించే పాస్‌వర్డ్‌లు, అకౌంట్ నంబర్‌తో సహా, ఎస్ బ్యాంక్‌లో లేదా ఏదైనా ఇతర బ్యాంకులో తనకు గల అకౌంట్‌ల వివరాలను యూజర్ ఏ సమయంలోనూ ఏ వ్యక్తికీ ఇవ్వకూడదని.

14. సదుపాయాలకు ఎస్ బ్యాంక్ కేవలం ఫెసిలిటేటర్‌గా ఉండిపోతుందని మరియు సదుపాయాల కోసం ఏదైనా బాధ్యతకు ఎస్ బ్యాంక్ వారంట్ లేదా క్లెయిమ్ ఇవ్వదని లేదా ఇలాంటి సదుపాయాలు లేదా మూడవ పక్షం మర్చంట్స్ యొక్క స్టాండింగ్ లేదా పేరు ప్రతిష్టలు వేటినీ ఎస్ బ్యాంక్ ఆమోదించదని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు.

15. ఎస్ బ్యాంక్ అందించే సదుపాయాలకు ఏవైనా లేదా అన్ని చార్జీలు ఎస్ బ్యాంక్ యొక్క స్వీయ విచక్షణాధికారం మేరకు ఉంటాయి. యూజర్‌కి ఎలాంటి నోటీసు లేదా వర్తమానం ఇవ్వకుండానే, ఎప్పటికప్పుడు దీన్ని విరమించుకునే లేదా మార్చే లేదా మార్పులుచేర్పులు చేసే స్వేచ్ఛ ఎస్ బ్యాంక్‌కు ఉందని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు.

16. ఏ కారణంతోనైనా సదుపాయాలను వినియోగించుకోవడానికి సంబంధించి లేదా వినియోగించుకోవడం వల్ల తన బ్యాంక్ అకౌంట్ మూసివేయబడితే లేదా నిలుపుదల చేయబడితే, యూజర్ నేరుగా బ్యాంక్ వద్ద ఈ సమస్యను పరిష్కరించుకోవాలి మరియు దీనికి ఎస్ బ్యాంక్‌ని బాధ్యురాలిని చేయనని కూడా యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు. యూజర్‌కి ఎస్ బ్యాంక్ తిరిగిచ్చే డబ్బు దేనిలోనూ వడ్డీ ఉండదు, ఎందుకంటే అప్లికేషన్ అనేది యూజర్‌కి ఎస్ బ్యాంక్ ఇస్తున్న వడ్డీ రహిత సదుపాయం అని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు.

17. యూజర్ రూఢిపరిచనిది మరియు అంగీకరించినది ఏమనగా (i) ఎస్ పే వాలెట్‌లో నిర్వహించిన బ్యాలెన్స్‌పై లేదా యూజర్ నిర్వహించిన లేదా ఉపయోగించిన అప్లికేషన్ అప్లికేషన్‌కి ఎస్ బ్యాంక్ వడ్డీ చెల్లించదు; (ii) అప్లికేషన్ గురించి యూజర్ చేసిన ఏవైనా రిఫరెల్స్‌కి ఎస్ బ్యాంక్ ద్రవ్య ప్రోత్సాహకం చెల్లించదు మరియు

ఇలాంటి ఏవైనా రిఫరెల్స్‌పై వచ్చిన ఫిర్యాదులకు ఎస్ బ్యాంక్‌ని బాధ్యురాలిని చేయకూడదు; (iii) యూజర్ సెట్ చేసిన లక్ష్యంపై మినహాయించుకున్న మొత్తంపై ఎస్ బ్యాంక్ వడ్డీ ఏమీ చెల్లించదు; (iv) షెడ్యూల్డు లావాదేవీలన్నీ గడువు తేదీన ఉదయం 12 గంటలకు అమలు చేయబడతాయి, అయితే ఇందుకు అవసరమైన బ్యాలెన్స్ అకౌంట్‌లో ఉంటేనే.

18. ఎస్ బ్యాంక్ తెలియజేసినవి కాకుండా ఇతర పద్ధతుల్లో అప్లికేషన్‌లో డబ్బును లోడ్ చేసేందుకు యూజర్ ప్రయత్నిస్తే, మొత్తం లేదా డబ్బు అప్లికేషన్‌లో లోడ్ చేయబడకపోవచ్చు మరియు ఇలాంటి మొత్తం లేదా డబ్బును తనకు అందిన తేదీ నుంచి 21 పని దినాల లోపు ఎస్ బ్యాంక్ తిరిగివ్వదని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు.

19. రెగ్యులేటర్‌లు లేదా ప్రభుత్వం ప్రచురించిన ప్రతికూల జాబితాలో యూజర్ పేరు కనిపిస్తే, ఇలాంటి యూజర్‌కి మంజూరు చేసిన లేదా వినియోగించుకున్న అప్లికేషన్‌ని సస్పెండ్ లేదా టెర్మినేట్ చేయడంతో సహా, తాను సరైనదని భావించిన చర్యను ఎస్ బ్యాంక్ తీసుకోవచ్చని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు.

20. వరుసగా ఒక (01) సంవత్సరం పాటు వాలెట్‌తో ఆర్థిక లావాదేవీని యూజర్ పూర్తి చేయకపోతే, యూజర్ యొక్క వాలెట్‌లో (వాలాట్ లోడింగ్) అన్ని క్రెడిట్ లావాదేవీలు ఎస్ బ్యాంక్ యొక్క స్వీయ నిర్ణయాధికారం మేరకు పరిమితం చేయబడతాయని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు. నిర్ధారణ పూర్తయిన తరువాత మరియు ఎప్పటికప్పుడు బ్యాంక్ నిర్వచించినట్లుగా తగిన శ్రద్ధ ప్రక్రియ తరువాత మాత్రమే వాలెట్ రీయాక్టివేట్ చేయబడుతుంది. ఎస్ బ్యాంక్ ఇచ్చిన అప్లికేషన్ ద్వారా చేసుకున్న అన్ని మరియు ఏవైనా లావాదేవీలకు యూజర్ బాధ్యులుగా ఉంటారు. ఒకవేళ నియమ నిబంధనలను ఉల్లంఘిస్తే లేదా యూజర్ చనిపోతే, దివాళా తీస్తే లేదా చట్టబద్ధ సామర్థ్యం లేకపోతే లేదా ఏదైనా ఇతర కారణంతో, యూజర్‌కి ముందుగా నోటీసు ఇవ్వకుండానే ఇక్కడ పేర్కొన్నట్లుగా, ఏ సమయంలోనైనా సదుపాయాలను ఎస్ బ్యాంక్ విరమించుకోవచ్చని లేదా టెర్మినేట్ చేయవచ్చని యూజర్ రూడిపరిచారు మరియు అంగీకరించారు.

21. ఈ అప్లికేషన్ ద్వారా, నేరుగా లేదా తన అసోసియేట్‌లు, ప్రతినిధులు, ఏజెంట్లు లేదా కాంట్రాక్ట్‌కు తీసుకోబడిన సర్వీస్ ప్రొవైడర్‌ల ద్వారా సదుపాయాలను బ్యాంక్ ఇవ్వవచ్చని యూజర్ రూడిపరిచారు మరియు అంగీకరించారు.

22. సదుపాయాలకు సంబంధించి ఎస్ బ్యాంక్‌కు యూజర్ ఇచ్చిన సమాచారంలో ఏదైనా లోపం లేదా నిలకడలేమిని కనుగొంటే లేదా వెల్లడిస్తే, ఇలాంటి సమాచారం యొక్క పూర్తి బాధ్యత యూజర్‌పై ఉంటుందని యూజర్ రూడిపరిచారు మరియు అంగీకరించారు. సదుపాయాలకు సంబంధించి ఎస్ బ్యాంక్‌కు ఎల్లవేళలా నిర్దుష్టమైన మరియు కరెక్టు సమాచారం సమర్పిస్తుందని యూజర్ రూడిపరిచారు, అంగీకరించారు మరియు ధృవీకరించారు. ఎస్ బ్యాంక్‌కు సమర్పించిన సమాచారంలో దోషం లేదా లోపం ఉన్నట్లుగా యూజర్ అనుమానిస్తే, వెంటనే ఎస్ బ్యాంక్‌కి యూజర్ తెలియజేయాలి. ఇలాంటి సమాచారం లేదా నోటిఫికేషన్ అందిన మీదట, వీలైన చోటల్లా దోషాన్ని వెంటనే సరిదిద్దడానికి ఎస్ బ్యాంక్ ప్రయత్నిస్తుంది.

**హెచ్. టెర్మినేషన్:**

1. యూజర్ చనిపోయినట్లుగా, దివాళా తీసినట్లుగా లేదా చట్టబద్ధ సామర్థ్యం లేనట్లుగా ఎస్ బ్యాంక్‌కి తెలిస్తే లేదా ఇక్కడ తెలియజేసినట్లుగా నియమ నిబంధనలను యూజర్ అతిక్రమిస్తే, యూజర్‌కి ముందుగా నోటీసు ఇవ్వకుండానే ఏ సమయంలోనైనా పాక్షికంగా లేదా సంపూర్ణంగా, సదుపాయాలను ఎస్ బ్యాంక్ తన స్వీయ నిర్ణయాధికారం మేరకు ఉపసంహరించవచ్చు లేదా టెర్మినేట్ చేయవచ్చు.
2. యూజర్ అప్లికేషన్ మూసివేత సదుపాయాలను ఆటోమేటిక్‌గా రద్దు చేస్తుందని యూజర్ రూఢిపరిచారు మరియు అంగీకరించారు. యూజర్ తన వాలెట్‌ని మూసివేయడాన్ని స్వచ్ఛందంగా ఎంచుకోవచ్చు. ఒకవేళ వాలెట్‌ని స్వచ్ఛందంగా మూసివేస్తే, వాలెట్‌లోని మిగతా మొత్తం యూజర్ యొక్క నిర్ధారించుకున్న బ్యాంక్ అకౌంట్‌కు మాత్రమే (ఎస్ బ్యాంక్ నిర్ధారణ చేసిన ప్రాతిపదిక) బదిలీ చేయబడుతుంది. ఎస్ బ్యాంక్‌లో లేదా భారతదేశంలో నెలకొల్పిన మరియు ఆపరేట్ చేసిన ఏదైనా ఇతర బ్యాంక్‌లో నిర్వహించిన అకౌంట్ వివరాలను నిర్ధారించుకునేందుకు బ్యాంక్ యొక్క అకౌంట్ వివరాలను (అకౌంట్ నంబర్ మరియు ఐఎఫ్ఎస్‌సి కోడ్) ఇవ్వడానికి యూజర్ బేషరతుగా అంగీకరించారు.
3. మూసివేయవలసిందిగా కోరుతూ యూజర్ నుంచి అభ్యర్థన అందిన మీదట, యూజర్ యొక్క బ్యాంక్ అకౌంట్‌కి వాస్తవ మొత్తాన్ని బదిలీ చేయడానికి ముందు నిర్ణీత మొత్తాన్ని డెబిట్ చేయడానికి ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది *(ఇలాంటి అభ్యర్థన సమయంలో యూజర్‌కి తెలియజేయాలని బ్యాంక్ తన స్వీయ నిర్ణయాధికారం మేరకు నిర్ధారించడానికి ముందు)*. యూజర్ యొక్క బ్యాంక్ అకౌంట్‌కి వాస్తవ ఫండ్స్‌ని ట్రాన్స్‌మిట్ మరియు/లేదా బదిలీ చేయడానికి ముందు ఎస్ బ్యాంక్ నిర్దేశించిన నిర్ధారణ ప్రక్రియకు కట్టుబడటానికి యూజర్ బేషరతుగా మరియు నిర్ద్వంద్వంగా అంగీకరించారు.
4. వర్తించే చట్టం లేదా రెగ్యులేషన్ ఇతరత్రా ఇచ్చినట్లుగా మినహా, యూజర్‌కి ముందుగా నోటీస్ ఇవ్వకుండానే ఏ సమయంలోనైనా, సెక్యూరిటి విషయాలపై ఆధారపడి సదుపాయాలను టెర్మినేట్ చేసే మరియు/లేదా విస్తరించే, అనుమతించే ఏవైనా లావాదేవీలను లేదా ఈ సదుపాయాలను ఉపయోగించి తగ్గించే లేదా సస్పెండ్ చేసే లేదా ఈ సదుపాయాలతో ముడిపడి వున్న లావాదేవీ పరిమితులను మరియు ప్రక్రియను మార్చే స్వీయ అధికారం ఎస్ బ్యాంక్‌కి ఉంది.
5. ఎస్ బ్యాంక్, తన స్వీయ నిర్ణయాధికారం మేరకు, యూజర్‌కి ముందుగా నోటీసు ఇవ్వకుండానే మరియు కారణం ఏదీ లేకుండానే ఏ సమయంలోనైనా సంపూర్ణంగా లేదా పాక్షికంగా సదుపాయాలను తాత్కాలికంగా విరమించుకోవచ్చు.
6. సదుపాయం సస్పెన్షన్ లేదా టెర్మినేషన్ అవసరమైన, సెక్యూరిటి కారణాలతో లేదా ఏదైనా అత్యవసరం ఉంటే లేదా నిర్వహించబడే మరమ్మతులు లేదా మెయింటెనెన్స్ పని ఉద్దేశం కోసం ముందుగా నోటీస్ ఇవ్వకుండా ఏ సమయంలోనైనా సదుపాయాలను ఎస్ బ్యాంక్ సస్పెండ్ చేయవచ్చు.

**ఐ. ఇండెమ్నిటి**

1. యూజర్‌కి సదుపాయాలు కల్పించేందుకు ఎస్ బ్యాంక్ అంగీకరించిన విషయాన్ని పరిశీలించిన మీదట, యూజర్ తన సొంత ఖర్చుతో, నిర్ద్వంద్వంగా మరియు బేషరతుగా ఎస్ బ్యాంక్‌కి మరియు దాని డైరెక్టర్‌లకు,

ఆఫీసర్‌లకు, యజమానులకు, ఏజెంట్లకు, సహ-బ్రాండర్స్‌కి లేదా ఇతర భాగస్వాములకు, ఉద్యోగస్తులకు, సమాచారం ఇచ్చేవారికి, లైసెన్సర్‌లకు, లైసైన్సీలకు, కన్సల్టెంట్లకు, కాంట్రాక్టర్లకు మరియు ఇతర వర్తించే మూడవ పక్షాలకు (ఉమ్మడిగా ''ఇండెమ్నిఫైడ్ పక్షాలు'') సహేతుకమైన అటార్నీ ఫీజు, మరియు అయిన ఖర్చులతో సహా అన్ని నష్టాలు, డేమేజ్‌లు, క్లెయిమ్‌లు, డిమాండ్‌లు, చర్యకు గల కారణాలు, డెట్ లేదా లయబిలిటి నుంచి ఇండెమ్నిఫై చేయడానికి, డిఫెండ్ చేయడానికి మరియు హాని లేకుండా చేయడానికి అంగీకరించారు, ఇవి వీటి నుంచి ఉత్పన్నం కావచ్చు: (i) ఇక్కడ ఇవ్వబడిన ఏవైనా నియమ నిబంధనలు వేటినైనా లేదా ఎప్పటికప్పుడు ఎస్ బ్యాంక్ నిర్దేశించిన ఏవైనా ఇతర అదనపు నియమ నిబంధనలు మరియు పాలసీలను ఉల్లంఘించడం లేదా అమలు చేయకపోవడం; (ii) సదుపాయాలను ఉపయోగించడం వల్ల ఉత్పన్నమయ్యే యూజర్ చర్యలు లేదా ఒమిషన్‌ల వల్ల కలిగిన ఇండెమ్నిఫైడ్ పక్షాలపై ఏదైనా క్లెయిమ్, డిమాండ్, వివాదం లేదా చట్టం; మరియు (iii) ఏదైనా చట్టాన్ని లేదా మూడవ పక్షం యొక్క హక్కులను యూజర్ నిర్లక్ష్యం చేయడం లేదా అతిక్రమించడం లేదా అతిక్రమించినట్లుగా ఆరోపించడం.

2. సదుపాయాలను ఎస్ బ్యాంక్ పాక్షికంగా లేదా సంపూర్ణంగా విరమించుకోవడంతో నిమిత్తం లేకుండా, ఈ ఇండెమ్నిటి చెల్లుబాటవుతుందని మరియు యూజర్ కట్టుబడి వుండాలని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.
3. ఈ ఇండెమ్నిటి కొనసాగే ఇండెమ్నిటి అని మరియు సదుపాయాల టెర్మినేషన్ లేదా గడువు ముగింపుతో నిమిత్తం లేకుండా, చెల్లుబాటు అవుతుందని మరియు చెలామణి అవుతుందని మరియు యూజర్ కట్టుబడాలని యూజర్ అంగీకరించారు మరియు ధృవీకరించారు.
4. ఏదైనా నష్టం, వ్యయం, మరియు క్లెయిమ్ అవి కలగకపోయినప్పటికీ లేదా స్వాభావికంగా కంటింజెంట్ కాకపోయినప్పటికీ వాటికి ఇండెమ్నిఫై చేయడానికి కావలసినంతగా ఇండెమ్నిఫైడ్ పక్షాలు నిర్ధారించినట్లుగా ఇలాంటి మొత్తాన్ని ఇండెమ్నిఫైస్ పక్షాలకు చెల్లించడానికి యూజర్ అంగీకరించారు మరియు రూఢిపరిచారు.

**జె. గోప్యత**

1. వర్తించే చట్టం నిషేధించని మేరకు, యూజర్‌కి సంబంధించి ఏదైనా గోప్యమైన సమాచారాన్ని లేదా సదుపాయాలను ఉపయోగించుకునేందుకు లేదా వినియోగించుకునేందుకు యూజర్ ఇచ్చిన ఏదైనా ఇతర సమాచారాన్ని బ్రాంచిలకు, ప్రతినిధి కార్యాలయాలకు, అనుబంధీకులకు, ప్రతినిధులకు, ఆడిటర్లకు మరియు ఎస్ బ్యాంక్ ఎంపిక చేసిన మూడవ పక్షానికి బదిలీ చేయడానికి ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది.
2. ఎస్ బ్యాంక్ పరిజ్ఞానం మరియు అధీనంలో యూజర్‌కి సంబంధించిన ఏదైనా మరియు మొత్తం సమాచారాన్ని ఏ సమయంలోనైనా ఏదైనా ఇతర బ్యాంక్‌కు లేదా అసోసియేషన్ లేదా ఆర్థిక సంస్థకు లేదా ఏదైనా ఇతర బాడీకి, తాను ఫిట్ అని భావించినట్లుగా, ఏ సమయంలోనైనా వెల్లడించడానికి ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది.
3. యూజర్‌కి ఎస్ బ్యాంక్ మంజూరు చేసిన సదుపాయాల టెర్మినేషన్‌ని లేదా గడువు ముగింపు వరకు ఈ క్లాజు ఉంటుంది.

**కె. డిస్‌క్లెయిమర్‌లు:**

1. లయబిలిటిలో ఏదైనా లేదా మొత్తం విమోచనం కలుగుతుంది ఒకవేళ: (i) అవసరమైన భౌగోళిక శ్రేణిలో ఉండకపోవడం లేదా ప్రకృతి వైపరీత్యాలతో సమా ఏదైనా ఇతర కారణం లేదా ఏవైనా చట్టపరమైన అవరోధాలు లేదా టెలికమ్యూనికేషన్ నెట్‌వర్క్‌లో ఏవైనా సాంకేతిక లోపాలు లేదా వాస్తవంగా ఎస్ బ్యాంక్ నియంత్రణలో లేని ఏవైనా ఇతర కారణాలతో సహా ఏదైనా ఇతర కారణంతో ఫోర్స్ మెజూరే వల్ల సదుపాయాలను వినియోగించుకోవడంలో యూజర్ విఫలంకావడం; (ii) పైన తెలియజేసిన కారణాల వల్ల సదుపాయాల్లో ఏవైనా లోపాల వల్ల యూజర్‌కి లేదా మరొక వ్యక్తి ఎవరికైనా ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా కలిగిన నష్టం వల్ల ఉత్పన్నమైన ఏదైనా రకం బాధ్యత; (iii) ప్రాసెసింగ్ లేదా ట్రాన్స్‌మిషన్‌లో ఏదైనా గోప్యమైన సమాచారం కోల్పోవడం లేదా మరొక వ్యక్తి ఎవరైనా అనధికారికంగా ప్రవేశసౌలభ్యం పొందితే లేదా గోప్యతను ఉల్లంఘిస్తే; (iv) సర్వీస్ ప్రొవైడర్లు లేదా సదుపాయాలను ప్రభావితం చేసే ఏదైనా మూడవ పక్షం పరంగా ఏదైనా లోపం లేదా వైఫల్యం ఉంటే.
2. సదుపాయాలకు సంబంధించి లేదా వాటి నుంచి ఉత్పన్నమయ్యే, ఎవరైనా సర్వీసు ప్రొవైడర్ లేదా ఏదైనా మూడవ పక్షం ఇచ్చిన సర్వీస్ నాణ్యతకు సంబంధించినంత వరకు ఎస్ బ్యాంక్ విస్పష్టంగా లేదా గర్భితంగా వారంటీ ఇవ్వదు.
3. అప్లికేషన్ ద్వారా కొత్త క్రెడిట్ కార్డ్ లేదా ట్రావెల్ కార్డ్‌కు యూజర్ చేసిన అభ్యర్థనలన్నీ ఎస్ బ్యాంక్ యొక్క స్వీయ నిర్ణయాధికారం మేరకు ఉంటాయి. కొత్త క్రెడిట్ కార్డ్ లేదా ట్రావెల్ కార్డు కోసం అభ్యర్థన చేయడం ఎస్ బ్యాంక్ ఆమోదించినట్లుగా భావించకూడదనే విషయం యూజర్ రూఢిపరుస్తున్నారు మరియు ధృవీకరిస్తున్నారు. యూజర్ నుంచి వచ్చిన అభ్యర్థనలను ఆమోదించడం ఎస్ బ్యాంక్ నిర్దేశించినట్లుగా క్రెడిట్ కార్డ్ లేదా ట్రావెల్ కార్డ్ జారీ చేయడానికి నియమ నిబంధనలను నెరవేర్చడానికి లోబడి ఉంటుంది.
4. సదుపాయాలకు సంబంధించి అప్లికేషన్ ద్వారా స్వయంగా లేదా ఇతరత్రా సంక్రమింపజేసినా మెసేజ్‌లు లేదా నోటిఫికేషన్‌ల గోప్యత లేదా సెక్యూరిటీకి ఎస్ బ్యాంక్ వారంటీ ఇవ్వదు.
5. సిస్టమ్ మరియు నెట్‌వర్క్ లేదా అవి పనిచేయడం లేదా పనితీరుకి లేదా యూజర్‌కి లేదా సదుపాయాలకు సంబంధించి ఎవరైనా వ్యక్తికి కలిగిన ఏదైనా నష్టం లేదా డేమేజ్‌కి సంబంధించినవి ఎస్ బ్యాంక్ వారంటీ ఇవ్వదు.
6. యూజర్ యొక్క టెలికమ్యూనికేషన్ పరికరాలు, ఎస్ బ్యాంక్ సిస్టమ్ లేదా ఎవరైనా సర్వీసు ప్రొవైడర్ యొక్క నెట్‌వర్క్ మరియు లేదా సదుపాయాలు అందించడానికి అవసరమైనట్లుగా ఇలాంటి సర్వీసులు అందించే ఏదైనా మూడవ పక్షం బ్రేక్‌డౌన్ కావడం, అవాంతరం కలగడం, సస్పెండ్ కావడం లేదా విఫలంకావడం వల్ల లేదా యూజర్ యొక్క టెలికమ్యూనికేషన్ పరికరం మరియు ఎవరైనా సర్వీసు ప్రొవైడర్ యొక్క నెట్‌వర్క్ మరియు ఎస్ బ్యాంక్ సిస్టమ్ నుంచి మెసేజ్ లేదా ఏదైనా సమాచారం ట్రాన్స్‌మిషన్‌లో ఏదైనా వైఫల్యం, జాప్యం, అవాంతరం, సస్పెన్షన్, ఆంక్షలు లేదా దోషం లేదా స్పందనలను రూపొందించడంలో మరియు తిరిగివ్వడంలో మరియు అభ్యర్థనను అందుకోవడంలో మరియు ప్రాసెస్ చేయడంలో ఎస్ బ్యాంక్ ఏదైనా జాప్యం చేయడం, అవాంతరం కలగడం, సస్పెన్షన్ పరిష్కారం లేదా దోషానికి సంబంధించి ఉత్పన్నమయ్యే యూజర్ లేదా ఎవరైనా వ్యక్తికి కలిగిన, ఊహించినా లేదా ఊహించకపోయినా, సాఫ్ట్‌వేర్‌తో సహా ఏదైనా పరికరం విలువ లేదా ఉపయోగించుట కోల్పోవుట, ఆదాయం, లాభం, వ్యాపారం, కాంట్రాక్ట్‌లు, ఊహించిన

పొదుపులు లేదా గుడ్ విల్ కోల్పోవడంతో సహా ప్రత్యక్షంగా, పరోక్షంగా లేదా పరిస్థితులను బట్టి కలిగిన ఏదైనా నష్టం లేదా డేమేజ్‌కి, ఎస్ బ్యాంక్ మరియు/లేదా దాని డైరెక్టర్లు మరియు ఉద్యోగులు, ఏజెంట్ లేదా కాంట్రాక్టర్లను బాధ్యులను చేయకూడదు.

7. ఇక్కడ ఇవ్వబడిన నియమ నిబంధనలకు విరుద్ధంగా ఉన్న దేనితోనూ నిమిత్తం లేకుండా, యూజర్‌కి మరియు సెల్యులార్ సర్వీస్ ప్రొవైడర్‌కి లేదా ఏదైనా మూడవ పక్షానికి మధ్య కలిగే ఏదైనా వివాదానికి (దాని తరఫున ఎస్ బ్యాంక్ నియమించినా లేదా నియమించకపోయినా లేదా ఇతరత్రా) యూజర్‌కి ఏ విధంగానూ బాధ్యులవ్వకూడదు లేదా ఎస్ బ్యాంక్‌కి ప్రమేయం కల్పించకూడదు.

8. యూజర్ నిర్దేశనలను అమలు చేసేందుకు సదుపాయం ద్వారా పంపిన వ్యక్తిగత లేదా అకౌంట్ సమాచారం గోప్యత, రహస్యం మరియు సెక్యూరిటీకి ఎస్ బ్యాంక్‌ని బాధ్యురాలిని చేయకూడదు.

9. గణాంకపరమైన విశ్లేషణ కొరకు లేదా క్రెడిట్ రేటింగు కొరకు, న్యాయపరమైన ఆదేశాలకు అనుగుణంగా, ఏదైనా టెలికమ్యూనికేషన్ లేదా ఎలక్ట్రానిక్ క్లియరింగ్ నెట్‌వర్క్‌లో పాల్గొన్న కారణంతో సహా, ఎస్ బ్యాంక్ మూడవ పక్షానికి వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించడం వల్ల యూజర్‌కి కలిగిన ఏదైనా నష్టానికి ఎస్ బ్యాంక్‌ని బాధ్యురాలిగా చేయకూడదు.

**ఎల్. సబ్-కాంట్రాక్టింగ్**

1. యూజర్‌కి నోటీస్ లేదా వర్తమానం ఇవ్వకుండానే లేదా సమ్మతి లేకుండానే ఎవరైనా మూడవ పక్షానికి లేదా స్వతంత్ర కాంట్రాక్టరుకు సదుపాయాల కింద తన బాధ్యతల పనితీరును ఎస్ బ్యాంక్ సబ్ కాంట్రాక్ట్‌కు ఇవ్వవచ్చు.

2. ఈ నియమ నిబంధనల్లో ఉన్న దేనిని ఎస్ బ్యాంక్‌కి మరియు సబ్ కాంట్రాక్టరుకు లేదా స్వతంత్ర సర్వీస్ ప్రొవైడర్‌కి మధ్య ఏదైనా కాంట్రాక్చువల్ బంధాన్ని సృష్టించేందుకని పరిగణించకూడదు, లేదా సబ్ కాంట్రాక్టర్ లేదా స్వతంత్ర సర్వీస్ ప్రొవైడర్ నుంచి బకాయివున్న ఏదైనా డబ్బును చెల్లించవలసిన బాధ్యత ఏదీ ఎస్ బ్యాంక్‌కు లేదు.

**ఎం. సర్వరబిలిటీ**

1. సంబంధిత అధికారం గల కోర్ట్ ఏదైనా ఈ డాక్యుమెంటులోని ఏదైనా నిబంధనను లేదా ప్రొవిజన్‌ని చెల్లనిదిగా చేస్తే, ఈ కొనుగోలు ఉత్తర్వులోని మిగతా నియమ నిబంధనలు బలహీనపడవు మరియు సంపూర్ణంగా అమలులో ఉంటాయి.

**ఎన్. మూడవ పక్షం లబ్ధిదారులు**

1. ఇక్కడ పొందుపరచిన లేదా ప్రస్తావించినట్లుగా మినహా, ఇక్కడ ఇచ్చిన లేదా సూచించిన ఏదీ, యూజర్ మినహా మరొక వ్యక్తి లేదా సంస్థకు ఏవైనా హక్కులు అందించేందుకు ఉద్దేశించినది కాదు లేదా పరిగణించకూడదు.

**ఓ. ఫీజు మరియు కస్టమర్ మద్దతు**

1. ఎస్ పే వాలెట్ నుంచి ఏదైనా బ్యాంక్ అకౌంట్‌కి ఏదైనా మొత్తాన్ని యూజర్ బదిలీ చేసినప్పుడు యూజర్‌కి ఎస్ బ్యాంక్ ఫీజు విధిస్తుంది. బదిలీ చేసిన మొత్తంలో ఫీజు 2.5% ఉంటుంది. యూజర్‌లకు విధించే ఫీజును సవరించడానికి మరియు మార్చడానికి ఎస్ బ్యాంక్‌కి హక్కు ఉంది.

2. ఎస్ పే వాలెట్‌కి సంబంధించిన మరింత సమాచారం కోసం యూజర్‌లు www.yesbank.in లేదా yespay.co.in చూడవచ్చు.

3. ఏవైనా ప్రశ్నలు/ఫిర్యాదుల కొరకు, యూజర్‌లు ఎస్ బ్యాంక్ యొక్క టోల్ ఫ్రీ నం. - 1800 2000ని సంప్రదించవచ్చు లేదా yestouch@yesbank.in కి ఈమెయిల్ పంపవచ్చు.

4. ఒకవేళ ఇచ్చిన పరిష్కారం మీ ఆకాంక్షలను నెరవేర్చకపోతే, ఫిర్యాదుల పరిష్కార అధికారిని యూజర్ head.grievanceredressal@yesbank.inలో సంప్రదించవచ్చు. ఫిర్యాదుల పరిష్కార అధికారి ఇచ్చిన పరిష్కారం సంతృప్తికరంగా లేకపోతే ప్రధాన నోడల్ అధికారిని యూజర్ principal.nodalofficer@yesbank.inలో సంప్రదించవచ్చు.

5. యూజర్‌కి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా ఎస్ బ్యాంక్ రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్ స్కీమ్, 2006 కింద కవర్ చేయబడుతోంది. ఈ స్కీమ్ కింద, బ్యాంక్‌పై దాఖలైన ఏదైనా ఫిర్యాదును 30 రోజుల లోపు పరిష్కరించకపోతే సంబంధిత నగరంలోని బ్యాంకింగ్ ఒంబుడ్స్‌మన్‌కి రాయవచ్చు. సంప్రదింపు వివరాల కొరకు దయచేసి ఈ కింది లింక్‌ను అనుసరించండి: https://www.rbi.org.in/Scripts/bs_viewcontent.aspx?Id=164

**పి. గవర్నింగ్ చట్టం మరియు అధికారపరిధి:**

1. ఎస్ బ్యాంక్ ఇక్కడ పేర్కొన్న, సవరించిన లేదా ఎప్పటికప్పుడు మార్పులు చేసిన నియమ నిబంధనలన్నిటినీ భారతదేశంలోని చట్టాలకు అనుగుణంగా వ్యాఖ్యానించడం జరుగుతుంది మరియు వివాదాలన్నీ దాని కింద పరిష్కరించబడతాయి.

2. ఏవైనా లేదా అన్ని వివాదాలు, వివాదాస్పదం లేదా ఎస్ బ్యాంక్ ఇక్కడ పేర్కొన్న, సవరించిన లేదా ఎప్పటికప్పుడు మార్పులు చేసిన నియమ నిబంధనలన్నిటికి సంబంధించి లేదా ఉత్పన్నయమ్యే క్లెయిమ్‌లు, ఉల్లంఘన, టెర్మినేషన్ లేదా చెల్లుబాటుతో సహా, ముంబయిలోని కోర్టుల అధికార పరిధికి మాత్రమే సమర్పించడం జరుగుతుంది.

**పైన ఇవ్వబడిన నియమ నిబంధనలన్నిటి యొక్క అంతర్‌భావాన్ని యూజర్ చదివారు మరియు అర్థంచేసుకున్నారు స్వేచ్ఛాయుత అభీష్టంతో, అవగాహనపూర్వక సమ్మతితో మరియు సంకల్పంతో అప్లికేషన్ ద్వారా సదుపాయాలు వినియోగించుకోవడానికి అంగీకరించారు.**